


# టీజర్ వచ్చేస్తోంది!


'యాత్ర'మూవీకి సీక్వెల్‌గా 'యాత్ర 2' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. మహి వి. రాఘవ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి పాత్రలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాత్రలో హీరో జీవా నటిస్తున్నారు. వైఎస్సార్ తనయుడు, ఏపీ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా నాయకుడిగా ఎదిగిన తీరుని, 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ ఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది.

ఈ ఏడాది ఫిబ్రవరి 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. రిలీజ్ డేట్ దగ్గర పడడంతో ప్రమోషన్స్‌లో స్పీడ్ పెంచింది చిత్ర యూనిట్. ఇప్పటికే హీరో జీవా లుక్‌తో పాటు వైఎస్ భారతీ పాత్ర పోషిస్తున్న మరాఠీ నటి కేతకి నారాయణన్ లుక్‌ని కూడా రిలీజ్ చేశారు. ఇక త్వరలోనే ఈ సినిమా టీజర్‌ని విడుదల చేయబోతున్నారు. జనవరి 5న యాత్ర 2 టీజర్ రాబోతుంది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ.. మమ్ముట్టి, జీవాలకు సంబంధించిన కొత్త పోస్టర్‌ని విడుదల చేసింది.

# పెళ్లికి వేళయింది..

పంజాబీ భామ రకుల్‌ప్రీత్‌సింగ్ పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీతో ఈ అమ్మడు గత మూడేళ్లుగా ప్రేమాయణం సాగిస్తున్నది. వీరిద్దరు కలిసి పలు ప్రైవేట్ పార్టీలకు హాజరైన ఫొటోలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. గతంలో పెళ్లి గురించి అడిగినప్పుడు సమయం వచ్చినప్పుడు తప్పకుండా చేసుకుంటానని బదులిచ్చింది రకుల్‌ప్రీత్‌సింగ్. తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరి 22న గోవాలో ఈ జంట పెళ్లిపీటలెక్కబోతున్నట్లు తెలిసింది. అక్కడ ఓ ప్రముఖ రిసార్ట్‌లో వీరి వివాహం జరగనుందని సమాచారం. ఇరు కుటుంబ సభ్యులతో పాటు బాలీవుడ్ సన్నిహితుల సమక్షంలో వైభవంగా పెళ్లికి సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. గత కొంతకాలంగా తెలుగు చిత్రసీమకు దూరంగా ఉంటున్న రకుల్‌ప్రీత్‌సింగ్..బాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. 'కొండపొలం' తర్వాత మరే తెలుగు చిత్రంలో నటించలేదు రకుల్‌ప్రీత్‌సింగ్. తమిళంతో పాటు బాలీవుడ్‌లో మాత్రం చక్కటి అవకాశాలతో దూసుకుపోతున్నది.





# వారం రోజులు అక్కడే ఉన్నా.. ఇంతలోనే అలా..!



జపాన్‌లో సంభవించిన వరుస భూకంపాల ఘటనపై యంగ్ టైగర్ ఎన్టీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్త ఏడాదికి ప్రజలందరూ స్వాగతం పలుకుతున్న వేళ జపాన్ ప్రజలు గుండెల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. జపాన్‌లో షూటింగ్ ముగించుకొని సోమవారం రాత్రి తారక్ హైదరాబాద్ చేరుకున్నారు. వారం రోజులపాటు అక్కడ 'దేవర' చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ సినిమా చిత్రీకరించిన ప్రాంతంలో భూకంపం రావడం తన హృదయాన్ని కలచివేసిందని.. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు త్వరగా కోలుకోవాలని తారక్ ట్వీట్ చేశారు.

"జపాన్ నుంచి ఇవాళే ఇంటికి వచ్చాను. అక్కడ భూకంపం గురించి తెలిసి షాక్ అయ్యాను. గత వారం అంతా అక్కడే ఉన్నాను. భూకంపం బారిన పడిన ప్రజల గురించి తలచుకుంటే గుండె తరుక్కుపోతోంది. వాళ్ళు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. జపాన్ ప్రజలందరూ ధైర్యంగా ఉండండి" అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. సోమవారం జపానలో దాదాపు 21 సార్లు భూమి కంపించడంతో పశ్చిమ ప్రాంతం అస్తవ్యస్తం అయింది. ఆరుగురు మృతి చెందగా.. పలువురు గాయపడినుట్ల అధికారులు చెబుతున్నారు.

# 'గుంటూరు కారం'.. కొత్త ట్రెండ్‌కు శ్రీకారం



'గుంటూరు కారం' చిత్ర బృందం కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టనుంది. తమ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను యూఎస్ థియేటర్‌లో లైవ్ టెలీకాస్ట్ చేయబోతున్నట్లు తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టర్ విడుదల చేసింది. కాలిఫోర్నియాలోని సినీ లాంజ్ ఫ్రీమాంట్ 7 సినిమాస్ స్క్రీన్‌పై వేడుక దృశ్యాలు ప్రదర్శితం కానున్నాయి. సినీ వేడుకలు వెండితెరపై కనిపించనుండడం చిత్ర పరిశ్రమలో ఇదే తొలిసారి. ఆ సెలబ్రేషన్ ఎప్పుడుంటుందనే వివరాలను చిత్ర బృందం ఇంకా వెల్లడించలేదు. ఈ నెల 5న హైదరాబాద్‌లో ఉండొచ్చని సమాచారం.

# హీరోయిన్ సంయుక్త పెళ్లా? అలా జరగడం వల్లే రూమర్స్




మరో తెలుగు హీరోయిన్ పెళ్లికి రెడీ అయిందా? అంటే అవుననే టాక్ గట్టిగా వినిపిస్తుంది. దీనికి తగ్గ లాజిక్స్ కూడా చెబుతున్నారు. త్వరలోనే ఈ యంగ్ సెన్సేషనల్ బ్యూటీ.. వివాహం జరిగే అవకాశముందని తెగ మాట్లాడేసుకుంటున్నారు. ఈ న్యూస్ ఆమె ఫ్యాన్స్ చెవిలో పడింది. దీంతో వాళ్లు తెగ బాధపడిపోతున్నారు. ఇంతకీ ఎవరా బ్యూటీ? అసలెందుకు పెళ్లి రూమర్స్ వచ్చాయి?

మలయాళ బ్యూటీ సంయుక్త మేనన్.. మిగతా భాషల్లో ఏం సినిమాలు చేసిందనేది పక్కనబెడితే తెలుగులో మాత్రం లక్కీ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఎందుకంటే తొలి మూవీ 'భీమ్లా నాయక్', బింబిసార, సార్, విరూపాక్ష.. ఇలా వరసగా నాలుగు సినిమాలతో హిట్ కొట్టింది. దీంతో టాలీవుడ్ అదృష్ట కథానాయిక అనిపించుకుంది. తాజాగా 'డెవిల్' సినిమాతో వచ్చింది. కాకపోతే ఇదైతే హిట్ అనిపించుకోలేదు.

ఇకపోతే ఈ ఏడాది నాలుగు సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన సంయుక్త మేనన్.. కొత్తగా ఒక్కటంటే ఒక్క సినిమా ఒప్పుకోలేదట. తెలుగులో మాత్రమే కాదు తమిళ, మలయాళ.. ఇలా ఏ భాషా మూవీలోనూ నటించట్లేదు. ప్రస్తుతానికైతే ఆమె నటిస్తున్నట్లు ఎక్కడా క్లారిటీ లేదు. అయితే 2024లో పెళ్లి చేసుకోవాలని ఫిక్స్ అయిందని, అందుకే సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వట్లేదని అంటున్నారు.


సంయుక్త మేనన్ ప్రస్తుత వయసు 28 ఏళ్లు. మరీ ఇంత చిన్న వయసులో పెళ్లి చేసేసుకుంటుందా? ఆమె మ్యారేజ్ నిజం కాదని కొందరు అంటున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటనేది స్వయంగా సంయుక్త స్పందిస్తే తప్ప క్లారిటీ రాదు. సో అదన్నమాట

# దేవర వారు వేంచేస్తున్నారు



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్నభారీ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకుడు. శరవేగంగా సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయ్యింది. "జనతా గ్యారేజ్" తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్ లో రాబోతున్న చిత్రమిది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోన్న ఈ చిత్రంలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నారు. 'దేవర' సినిమా రెండు భాగాలుగా రిలీజ్ అవుతుంది. అందులో పార్ట్ 1 ఈ ఏడాది ఏప్రిల్ 5న వరల్డ్ వైడ్ గా తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీ ఎత్తున విడుదలకు సిద్ధమవుతుంది. అభిమానులు, ప్రేక్షకులు దేవరతో కొరటాల శివ అండ్ టీమ్ క్రియేట్ చేసిన ఓ కొత్త ప్రపంచం ఎలా ఉంటుందో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ భారీ చిత్రం రూపొందుతోంది. అనిరుద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు!!

# రొమాంటిక్ ఫొటోతో క్లారిటీ ఇచ్చినట్టేనా



సిద్ధార్థ్, అదితి రావు హైదరి మధ్య కుచ్ కుచ్ హోతా హై అని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. వీరిద్దరూ కలిసి అజయ్ భూపతి దర్శకత్వంలో 'మహా సముద్రం' చిత్రంలో నటించారు. అప్పుడే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందని ప్రచారం నడుస్తోంది. ఓ సందర్భంలో అలాంటిది ఏమీ లేదంటూ సెలవిచ్చారు. కానీ తరచూ పార్టీలకు, షికార్లకు వెళ్తూనే ఉన్నారు. కనిపించారు. హిట్ పాటలకు రీల్స్ కూడా చేశారు. ఇద్దరూ కలిసి ఎన్నోసార్లు కెమెరాకు చిక్కారు. తాజాగా మరోసారి ఈ జంట వార్తల్లో నిలిచారు. తాజాగా అదితీరావు హైదరీ సిద్ధార్థ్‌తో ఉన్న ఫొటోను షేర్ చేసి 'హ్యాపీ బ్లెస్డ్ గ్రేట్‌ఫుల్' అని పోస్ట్ చేసింది. 'మ్యాజిక్ చేయాలంటే.. ఆనందం, ప్రేమ, నవ్వులు, ఇంద్రదనస్సు..ఉండాలి. ఇవన్నీ నీతోనే సాధ్యం అనే అర్థం వచ్చేలా ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనిని చూసిన నెటిజన్లు ఇద్దరి మధ్య ఉన్న లవ్‌స్టోరీని అఫీషియల్‌గా చెప్పారనే ఊహల్లో ఉన్నారు. ఇంతకీ సిద్ధార్థ్, అదితీల మధ్యనున్న ప్రేమకు ఇది అఫీషియల్ అనౌన్స్ మెంట్ అనుకోవచ్చా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. మరి కొందరు అయితే ప్రేమ ఓకే.. మరి పెళ్లెప్పుడూ? అంటూ వరుస ట్వీట్లు పెడుతున్నారు. అయితే ఈ విషయంఐ సిద్ధార్థ్ మాత్రం నోరు విప్పట్లేదు. గతంలో ఓ ఇంటర్వ్యూలో సిద్ధార్థ్‌తో డేటింగ్‌పై ప్రశ్న ఎదురైంది. దీనిపై ఆమె స్పందిస్తూ అలాంటిడి ఏమన్నా ఉంటే నేనే చెప్తానంటూ మాట దాటవేసింది.